# పార్టీ లో స్వేచ్ఛ ఉంటుంది, కానీ లక్ష్మణ రేఖ దాటొద్దు

## క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎంపీ మల్లు రవి.

**హైదరాబాద్ :** మూడు సార్లు ఎంపీ అయ్యా, ఒకసారి ఎమ్మెల్యే, రెండు సార్లు ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిని అయ్యాను కానీ నాకు పార్టీ లో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా రావడమే నాకు ఆనందాన్ని ఇచ్చింది.నాకు ఈ అవకాశం ఇచ్చిన ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే గారికి ఏఐసీసీ అగ్రనేత లు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ లో ప్రజాస్వామిక స్వేచ్ఛ ఉంటుంది. నాలుగు గోడల మధ్య మీ అభిప్రాయాలను తెలపండి. కానీ ఎలాంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దు, క్రమశిక్షణ గీత దాటొద్దు.



ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను కలిసి ధన్యవాదాలు తెలిపిన మల్లు రవి

# కాంగ్రెస్ ప్రభుత్వం కు అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ కార్మికుల పై లేదు

**గోదావరిఖని,జూన్ 1** కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధి లేదని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆఫీస్ బేరర్ల సమావేశం లో ఆదివారం ఎల్లన్న భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేకియాకు షావలి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపుదాలపై ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటినప్పటికీ కనీస వేతనాలు జీవోను అమలు చేయలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి




సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచుతానని ఆమె ఇచ్చిన ముఖ్యమంత్రి జీతాలపై కనీస నోరు మెదపడం లేదన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరగడం వల్ల నిత్యవసర వస్తువులు కొరకు లేక పోతున్నారని తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే గద్దెనెక్కిన తర్వాత అందాల పోటీలు నిర్వహిస్తూ అప్పులు చేసి వజ్రాల కిరీటాలు బహుమతులు ఇస్తూ మురిసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్మికుల వేతనాలు పెంచాలని, లేనియెడల కార్మికుల ఉద్యమాలకు సిద్ధమవుతారని , రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో రమేష్, గోపాలరావు, రూప, భాస్కర్, సతీష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ( గోప) వారి ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు





**వేములవాడ :** గోప వారి ఆధ్వర్యంలో 2025 సంవత్సరము ఇంటర్మీడియట్ అండ్ ఎస్ఎస్సి లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులకు, గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మెమొంటో మెడల్ క్యాలెండర్ లడ్డు ప్రశంసా పత్రం గౌడ సంఘం భవన్లో అందివ్వడం జరిగింది. ఇందులో గోప రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, గోప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి శ్రీనివాస్ గౌడ్ గోపా రాష్ట్ర కోశాధికారి మొగిలి రఘునాథ గౌడ్ గోపరాజు ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ , గోపజిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేంద్ర గౌడ్ గోప జిల్లా ప్రధాన కార్యదర్శి వికృతి లక్ష్మీనారాయణ గౌడ్ పదవి బాలగౌడ్ నేరెళ్ల తిరుమల దేవేంద్ర, ముఖ్యఅతిథిగా జిల్లా చైర్మన్ గ్రంథాలయ సంస్థ,నాగుల సత్యనారాయణ గౌడ్,గుగ్గిళ్ళ జాగన్ గౌడ్,బుర్ర వెంకటేశం గౌడ్, చెక్కిళ్ల మహేష్ గౌడ్,కందుకూరి దేవదాస్ గౌడ్, జిల్లా రిటైర్ జడ్జి, ఎస్సై పిల్లి రామచంద్రం గౌడ్, బోయిన్పల్లి కానిస్టేబుల్ రాజశేఖర్ గ్రూప్ –1విజేత మంద విష్ణు పాల్గొన్నారు.

# బీసీల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి వెళ్లిన జిల్లా నాయకులు

**కరీంనగర్, జూన్ 01** హైదరాబాద్ లో జరిగిన బీసీల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ లోనీ బంజారాహిల్స్ లో గల కళింగభవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య



అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీ లో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని డిమాండు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో నామినేటెడ్ పదవులలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశం ఇవ్వాలని కోరారు. జిల్లా, మండల స్థాయిలో బీసీ వాదం బలంగా నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యకుడుగ్రీకు రవీందర్, మోటుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయం ఆసన్నమైంది

## : టీపిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ :** దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఫాసిస్టు శైలిలో పాలన సాగుతోంది. 'ఆపరేషన్ కగార్' పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను మేము ముక్తకంఠంతో ఖండిస్తున్నాం. ఇది శాంతి, రాజ్యాంగం పట్ల విధ్వంసకర చర్యగా భావిస్తున్నాం మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా చలించని ప్రధాని..అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొట్టికాయలు వేస్తే మాత్రం ఉగ్రవాదులతో చర్చలకు సిద్ధమయ్యారు పాకిస్తాన్తో కాల్పుల విరమణకు ముందుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం, మన దేశ పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరపకుండా మారణహోమం ఎందుకు చేస్తోంది? ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలి. ఇదే ప్రజాస్వామ్యానికి మౌలిక సూత్రం. కాంగ్రెస్ పార్టీ అహింస పునాదులపై నిర్మితమైంది. హింస ఎవరి నుంచైనా వస్తే దాన్ని మేము ఖండిస్తాం. గతంలో ఆర్థిక అసమానతలతో నక్సలిజం పుట్టింది. ఆ కాలంలో గ్రామాల్లో జరిగిన అఘాయిత్యాలు నక్సలిజం ద్వారా కొంత వరకైనా తగ్గాయి. కానీ క్రమేణ తప్పుదారి పడుతూ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యక్తిగత కక్షలు తీర్చుకునే ప్రయత్నాలకు వేదికగా మారిందిఇదే సమయంలో, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు శాంతియుత పరిష్కార మార్గాలను పరిశీలించకుండా, శాంతి భద్రత సమస్యను సాకుగా చూపి కేంద్రం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా అటవీ ప్రాంతాల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ




సంస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తోంది. మతం, కులం పేరిట రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2014లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, మత సెంటిమెంట్ ను సాకుగా చూపి బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో లౌకికవాద శక్తులు ఏకమవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రంలో కమ్యూనిజం భావాలు ఉన్నవారు బలపడాలి. దేశం మొత్తం ప్రజాస్వామ్య భావాలు ఉన్న వ్యక్తులు కలిసికట్టుగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది. కేంద్రంలోని ఫాసిస్టు పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# అర్హతలు ఉన్న కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి



## మధ్యప్రదేశ్ కలెక్టర్ పరికిపండ్ల నరహరి

**గోదావరిఖని, జూన్1** ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినూత్నంగా రూపొందించిన ప్రజాపద కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హత ఉన్న కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని మధ్యప్రదేశ్ కలెక్టర్ పరికిపండ్ల నరహరి కోరారు. ఆదివారం వసంత నగర్ లో ఆవిష్కరించిన బ్రోచర్లు ప్రారంభించి మాట్లాడారు. మన గ్రామాల్లో ఎంతో గొప్ప కలలు సంపద ఉందన్నారు. ఎందరో కళాకారులు సరైన వేదిక లేక చిన్న చూపు కారణంగా గుర్తింపు పొందలేక పోతున్నారని తెలిపారు. అలాంటి కళాకారులకు అవార్డులు ఇవ్వడం ద్వారా వారినీ గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. ఆర్థికంగా, మానసి కంగా ఎదగడానికి మార్గం సులభం అవుతుందన్నారు. ప్రతి జిల్లా నుంచి ప్రతిభా గల కళాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రత్యేక కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ను ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి నగర్ లోని తన నివాస ఆవరణలో ఆవిష్కరించారు. వివరాల కోసం సంప్రదించవలసిన సెల్ నంబర్లు

# రిటైర్డ్ సింగరేణి కార్మికుల పెన్షన్ సమస్యలకు పరిష్కారం చూపాలి

## రిటైర్డ్ సింగరేణి కార్మికులు

**గోదావరిఖని,జూన్01** రిటైర్డ్ సింగరేణి కార్మికుల పెన్షన్ సమస్యలకు పరిష్కారం చూపాలని, ఆదివారం సింగరేణి రిటైర్డ్ కార్మికులు ప్రకటనలు కోరారు. ఈ సందర్భంగా రిటైర్డ్ కార్మికుల అధ్యక్షులు దండం రాజు రామచంద్రరావు, ఉప ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్ మాట్లాడుతూ చర్చించ ̌డానికి ఈనెల 6న కోల్ ఇండియా హెడ్ ఆఫీస్ లో కోల్కతాలో యాజమాన్యం కార్మిక సంఘం నాయకులతో జేబీసీసీఐ టెక్నికల్ స్టాండరైజేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారని, గత డిసెంబర్లో జరిగిన సమావేశం మినిట్స్ ఎనిమిదవ అంశంలో, అధికారులకు 2017 జనవరి నుంచి 20 లక్షల సర్వీస్ గ్రాటివిటీ, సీలింగ్ అమలు పరిచినట్లుగా రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అదే చేయదు నుంచి అమలు పరచాలని డ్రాప్ చేయడం జరిగింది అన్నారు. ఈనెల 6న జరిగే సమావేశంలో 20 లక్షల సర్వీస్ గ్రాటివిటీ సమస్యను ఎజెండాలో పొందుపరిచిచర్చించి,అమలుపరచాలనివారు కోరారు.

# దశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్



**చేగుంట జూన్ 1 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వప్న అంజిరెడ్డి అమ్మ శ్రీ కీర్తిశేషులు బసికే రత్నమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన చేగుంట మండలం సర్పంచ్ ల పోరం మాజీ అధ్యక్షుడు మంచి కట్ల శ్రీనివాస్. తో పాటు కరణం గణేష్, బుజేందర్, చాముండేశ్వరి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు ఎంపీ రఘునందన్ రావు కి ఆహ్వాన పత్రిక అందజేసిన నాయకులు



**చేగుంట జూన్ 1 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలోని ఈనెల ఒకటి తేదీ నుండి మూడవ తేదీ వరకు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం వేడుకలు హాజరుకావాలని ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఆదివారం మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ మున్నూరు రామచంద్రం బిజెపి చేగుంట మండల్ నాయకులు గ్రామస్తులు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

